తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
20 డిసెంబర్ 2025
పేజీలు : 08



మట్టేవాడ పరిధిలోని చిన్న వడ్డెపల్లి చెరువులో శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అటవీ, దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని 60 వేల చేప పిల్లలు మూడు రకాలవి పంపిణీ చేశారు.

- వరంగల్ బ్యూరో, డిసెంబర్ 19 (జనం సాక్షి)

# మత్స్య కార్మికులు స్వయం ఉపాధి అవకాశాలు

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
- చెరువులో ఉచిత చేప పిల్లల వదిలిన మంత్రి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ మట్టేవాడ వారి పరిధిలోని చిన్న వడ్డేపల్లిలో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కార్మికులకు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ చిన్న వడ్డేపల్లి చెరువులో 80 నుంచి 100 మీల్లి మీటర్ల పరిమాణం గల చేపలను పంపిణీ చేయడం జరిగిందని, ఈ చేపలను ఎలాంటి ఖర్చు లేకుండా ప్రకృతి ప్రసాదించిన నాచు ను ఆహారంగా తీసుకుంటూ వాటి పరిమాణం పెరిగే కొద్ది మత్స్యకారులు మార్కెట్ ద్వారా అధిక లాభాలతో వారి జీవన ఉపాధి మెరుగు పరుచుకోవాలనే లక్ష్యంగా ఈ చేప పిల్లలను వొదలడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా వారి కుటుంబాలను ఆర్థిక భరోసా ఇస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి , ఆర్డీవో సుమ, ఫిషరీష్ ఏడి శ్రీపతి, తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత కార్పొరేటర్, మచ్చ పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా
# 50 క్వింటాళ్ల పత్తి దగ్ధం

**ములుగు,డిసెంబర్19(జనం సాక్షి):** ములుగు జిల్లా దేవగిరిపట్నం గ్రామంలో కాసర్ల కన్నయ్య యొక్క 50 క్వింటాళ్ల పత్తి దగ్ధం అయినది.మధ్యాహ్నం సమయం లో గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో పత్తి కి నిప్పు పెట్టారని రైతు కాసర్ల కన్నయ్య తెలిపారు.వచ్చి చూసే సరికి పత్తి మొత్తం దగ్ధం అయిందని తెలిపారు. పోలీస్ అధికారులకు పిర్యాదు చేయడం జరిగింది.అధికారులు స్పందించి వెంటనే రైతు కు ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూడాలని కోరారు.




## విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా
# మాక్ ఎక్సర్ సైజ్ ప్రదర్శన

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19(జనంసాక్షి):** ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది. ఈ నేపధ్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నతాధికారూలతొ కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. విపత్తులు సంభవించిన సమయంలో సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. గతంలో వరంగల్ నగరం భారీ వర్షాల వల్ల జలమయమైందని, వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు ఈ నెల 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్ లో డిఆర్ ఓ విజయలక్ష్మి, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ఎస్ డి ఆర్ ఎఫ్,పశు సంవర్ధక, పంచాయతీరాజ్, వైద్యారోగం, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రహదారి కోసం
# రైతుల సమక్షంలో సర్వే



మహదేవపూర్ :డిసెంబర్ జనం సాక్షి .నేషనల్ హైవే 353సి సంబంధించిన రహదారి కోసం మహదేవపూర్ రెవెన్యూ. నేషనల్ హైవే ఏఈఈ అధికారులతో కలిసి అలైన్మెంట్ పిక్సెషన్ పనులను శుక్రవారం కన్నెపల్లి శివారులో గల 2- 27 గుంటలు కాలేశ్వరం శివారులోని 7ఏకరాల 20 గుంటలు భూమిని రైతుల సమక్షంలో ఫీల్డ్ సర్వే నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ రామారావు తెలిపారు. ఫీల్డ్ కార్యక్రమంలో నా యొక్క నాయబ్ తహసిల్దార్ కృష్ణ ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి .రఘు .సర్వేయర్ రాజా రమేష్ జి పి ఓ స్యామ్ . రాజశేఖర్ నేషనల్ హైవే ఏఈఈ ఉన్నారు.

# నాడు భర్త... నేడు భార్య సర్పంచ్

## దంపతులకు కలిసి వచ్చిన జీడిగడ్డ తండ గ్రామం



**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనం సాక్షి):** నాడు భర్త సర్పంచ్ గా గెలుపొందాడు. నేడు భార్య సర్పంచ్ గా గెలుపొందింది. మండలంలోని జీడిగడ్డ తండా గ్రామంలో 2019 జనవరిలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్టీ జనరల్ రిజర్వేషన్ రావడంతో బానోతు లాల్ సింగ్ బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచిగా నిలబడి గెలుపొందాడు. మళ్లీ ఈ ఈ ఏడాది డిసెంబర్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్టీ మహిళకు సర్పంచ్ స్థానం రిజర్వేషన్ ఖరారు కావడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి లాల్ సింగ్ భార్య బానోతు వినోద సర్పంచ్ బరిలో నిలిచి సర్పంచిగా విజయం సాధించింది. దీంతో జీడిగడ్డ తండా గ్రామం ఆ ఇద్దరు దంపతులకు కలిసి వచ్చినట్లయింది. నాడు సర్పంచ్ గా మళ్లీ నేడు సర్పంచ్ గా ఇద్దరికీ అవకాశం రావడం అందులో బరిలో నిలిచి గెలవడం చాలా ఆనందంగా ఉందని బానోతు లాల్ సింగ్ వినోద దంపతులు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో హస్తం హవా



**నేరడిగొండ డిసెంబర్19(జనంసాక్షి):**కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని పల్లె పోరులో హస్తం హవా ఉందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.శుక్రవారం రోజున బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారి క్యాంపు కార్యాలయంలో బీంపూర్ మండలంలోని భగవాన్ పూర్ గ్రామ నూతన సర్పంచ్ గా గెలుపొందిన ఆడే యువరాజ్ నాందేవ్ ఉప సర్పంచ్ గెడం రాంజీ లు మర్యాద పూర్వకంగా కలిశారు.వారికి శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మార్కగుడా సర్పంచ్ కుడిమెత లత ఉప సర్పంచ్ పెందూర్ ధర్మ లను సన్మానించారు.ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పలు మండలాల్లోని పల్లెల్లో హస్తం హవా నెలకొందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నుపటేల్ శంకర్ కృష్ణ రాంప్రసాద్ అశోక్ దామోదర్ గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# నాడు తల్లి... నేడు కుమారుడు సర్పంచ్

## తల్లి, తనయుడికి కలిసి వచ్చిన గొల్లభామ తండ గ్రామం



**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనం సాక్షి):** నాడు తల్లి సర్పంచ్ గా ఏకగ్రీవమైంది. నేడు కుమారుడు సర్పంచ్ గా గెలుపొందాడు. మండలంలోని గొల్లభామ తండా గ్రామంలో 2019 జనవరిలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వేషన్ ఖరారు కావడంతో గుగులోతు మేజీ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయింది. మళ్లీ ఈ ఏడాది డిసెంబర్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్టీ జనరల్ కు సర్పంచ్ స్థానం రిజర్వేషన్ ఖరారు కావడంతో కాంగ్రెస్ పార్టీ నుండి గుగులోతు మేజీ తనయుడు గుగులోతు బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచి సర్పంచ్ గా విజయం సాధించాడు. దీంతో గొల్లభామ తండా గ్రామం నాడు తల్లికి నేడు తనయుడికి కలిసి వచ్చినట్లు అయింది. నాడు సర్పంచ్ గా తల్లికి నేడు సర్పంచిగా తనయుడికి ఇద్దరికీ అవకాశం రావడం అందులో తల్లి ఏకగ్రీవం కావడం తనయుడు బరిలో నిలిచి గెలవడం చాలా ఆనందంగా ఉందని తల్లి గుగులోతు మేజీ, తనయుడు గుగులోతు బాలు నాయక్ తెలిపారు.

# కాంగ్రెస్ నాలుగవ వార్డు సభ్యుడు సస్పెన్షన్

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్

**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనం సాక్షి):** మండలంలోని తిమ్మారాయిన్ పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ 4వ వార్డు సభ్యుడు మంద నరేష్ ను సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ శుక్రవారం తెలిపారు. స్థానిక సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున కాంగ్రెస్ గ్రామ కమిటీ నిర్ణయం మేరకు నాలుగవ వార్డు సభ్యుడు నరేష్ ను సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు. ఇప్పటినుండి కాంగ్రెస్ కు నరేష్ కు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారాయిన్ పహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి ఏటుకూరి బాలజోజి, రవి, రాయన్న, అర్లయ్య, రఫెల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల మీద పనిచేసే నాయకులను కేసుల్లో ఇరికించడం అన్యాయం

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వాలి
జి.యం.పి. ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్



**తొర్రూరు, డిసెంబర్19(జనంసాక్షి):**తొర్రూరులో ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న %జావీ% నాయకులను కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ అన్నారు. ఈ రోజు తొర్రూర్ లో రవిందర్ విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని కోరుతూ 6 నెలలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్న నాయకులు బొల్లం అశోక్, ఎండీ యాకూబ్, కొమ్మనబోయిన యాకన్న తదితర నాయకులపై అక్రమ కేసులు బనాయించి 16 రోజులుగా జైల్లో నిర్బంధించడం అన్యాయమని అన్నారు.సమస్యను పరిష్కరించి అర్హులైన వారికి పట్టాలు ఇప్పించాల్సిన ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే సమస్యను జఠిలం చేస్తూ పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేసిందనీ, ఈ ప్రభుత్వం కూడా రెండేండ్లుగా కాలయాపన చేస్తూ వారి అదుపు జాడల్లోనే నడుస్తుందన్నారు. కేసులతో జైళ్లతో ఉద్యమాన్ని అణిచి వేయాలని చూస్తే మరింత పెరుగుతుందని చెప్పారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం చేయాలని, నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిచో అన్ని సంఘాలను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు కడెం లింగయ్య, జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య, ఐలయ్య, కెవిపి ఎస్ నాయకులు దుర్గయ్య, బి. మమత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలో ఉండేది రెండు సంవత్సరాలే



◆**నర్సంపేట నియోజకవర్గం లో మార్పు మొదలైంది**
◆**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**
◆**నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం**

**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనం సాక్షి):** కాంగ్రెస్ అధికారంలో ఉండేది ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమేనని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నూతనంగా గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికలతో మార్పు మొదలైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మోసపు మాటలను ప్రజలు ఎవరూ నమ్మలేదన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న గ్రామాలు, తండాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీని ఆదరించి విజయాన్ని అందించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో ఓడిపోయిన అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్, చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్, అనుముల కుమారస్వామి, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, సర్పంచులు బుర్ర సుదర్శన్ గౌడ్, కంది శ్వేతా రెడ్డి, మెడబోయిన రజిత, బానోతు వినోద, యాట సుధాకర్, ధారావత్ రమేష్, చిలపాక అనిత, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్లో సామూహిక ధ్యానం చేయండి

**నిర్మల్ బ్యూరో, డిసెంబర్19(జనంసాక్షి):** ఈనెల 21న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ఫుల్నెస్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా పెద్ద ఎత్తున సామూహిక ధ్యానం నిర్వహిస్తున్నట్లు జోనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో ధ్యానానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ ధ్యానం 21వ తేదీ రాత్రి 8 గంటలకు 20 నిమిషాల పాటు ఉంటుందని, హైదరాబాద్ కన్హ శాంతివనం నుంచి కమలేష్ దేశ్బాయ్ పటేల్ నేతృత్వంలో లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. మతభేదాలు లేకుండా సర్వజనులు పాల్గొనవచ్చని, పోస్టర్లపై ఉన్న స్కానర్ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంతో మానవ పరివర్తనకు దోహదం కలుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సోలాపూర్ రాజేశ్వర్ ,తదితరులు పాల్గొన్నారు.



# జనగామలో టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్19,(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలు డిసెంబర్ 28, 29 తేదీల్లో జనగామ జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి శంకర్, పెంట అశోక్ తెలిపారు. శుక్రవారం గోడపత్రికలను సంఘ నాయకులు ఆవిష్కరించారు.డిసెంబర్ 28న ఉదయం 9.30 గంటలకు ఉపాధ్యాయుల మహాప్రదర్శన నిర్వహించనుండగా, అనంతరం ప్రారంభ సభలో రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొం టారు. మధ్యాహ్నం జరిగే విద్యా సదస్సుకు పాఠశాల విద్యా డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.29న జరిగే సమావేశాల్లో విద్యారంగ పరిస్థితి, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు వారు తెలిపారు.

# మేజర్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ కైవాసం

## 10 10 ఓట్ల మెజార్టీతో వి యం. రెడ్డి ఘనవిజయం



**మహదేవపూర్: డిసెంబర్ 20 (జనంసాక్షి)** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజ కవర్గంలోని మహదేవమండలంలో కాళేశ్వరం పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి కాళేశ్వరం గ్రామపంచాయతీని బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఒకపక్క కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలవడంతో సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ బల పరిచిన వేన్నపురెడ్డి మోహన్ రెడ్డిపోటీల్లో నిలవడం గ్రామప్రజల్లో ఉత్సాహం పెరిగింది. ఫ్యా నల్ తో సహా కాళేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ పితాని కైవాసం చేసుకుంది. బిఆర్ఎస్ గెలుపొందిన వార్డులు. 1.2.3.5..8.10.11. కాంగ్రెస్ గెలుపొందిన వార్డు లు.4.6 .7.9 .12. విజయం సాధించారు. బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గా వేన్నపరెడ్డి మోహన్ రెడ్డి. 1010. ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తనకు పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి 487 ఓట్ల తో పరాజయంమైనాడు. 1497 ఓట్లు వచ్చినాయి. జిల్లాలోని అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాళేశ్వరం సర్పంచ్ అభ్యర్థిగావేన్నపురెడ్డి మోహన్ రెడ్డి రికార్డ్ సృష్టించారు. ఎన్ని అడ్డంకులు ఒడిదొడుకులు ఎదురైనాకూడా వాటికితట్టుకొని వేన్నపురెడ్డి మోహన్ రెడ్డి భారీమెజార్టీతో విజయం పొందినాడు.కాళేశ్వరం గ్రామ ప్రజలు. కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

## మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ



**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయంలో వినియోగదారుల చట్టం హక్కులు బాధ్యతల పై హైస్కూల్ స్థాయి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ శుక్రవారం తెలిపారు. జిల్లా వినియోగదారుల చట్టం జనరల్ సెక్రటరీ ఈగ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని వినియోగదారుల హక్కుల చట్టం పై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ మాట్లాడుతూ వినియోధారుల హక్కుల చట్టం ప్రాముఖ్యతను వివరిస్తూ మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో హాజరుకావాలని తెలిపారు.మండల స్థాయి లో ప్రథమ బహుమతి జీ.వైష్ణవి కేజీబీవి,ద్వితీయ బహుమతి కె.శ్రీహర్ష మోడల్ స్కూల్ అమీనాబాద్,తృతీయ బహుమతిఏ.సాత్విక హైస్కూల్ ఉప్పరపెల్లి విద్యార్థులు గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, అనుపమ, యాకూబ్, తేజస్విని, ఎంఆర్సి సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి, సీఆర్పీ లు సంపత్, స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ ఎస్సీ ఎస్టీలకు స్ఫూర్తి సాయన్న గెలుపు



**సారంగాపూర్ డిసెంబర్19(జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీలకు స్ఫూర్తిగా అడెల్లీ గ్రామ సర్పంచ్ దండు సాయన్న గెలుపు అని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ యాటకారి సాయన్న ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అడెల్లి గ్రామంలో జనరల్ స్థానంలో సర్పంచ్ గా ఎన్నికైన దండు సాయన్న కు జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీలకు సమాన భాగస్వామ్యం పై ఒక అవగాహనకు వస్తుందని, రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు అడెల్లి స్ఫూర్తితో అధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ మండల నాయకులు దొంతుల చంద్రశేఖర్ కల్లూరు సుధాకర్ సుంకరి రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

## 40 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 19 (జనం సాక్షి**కెయూసి పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీకి పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి పోలీసులు సూమారు ఐదు లక్షల విలువ గల 40 గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత వివరాలను వెల్లడిస్తూ ఆసిఫాబాద్ జిల్లా తాండుర్ మండలం, రేచిని గ్రామం, ప్రస్తుతం హనుమకొండ పరిధిలో నివాసం వుంటున్న సబ్బాని రంజిత్ (24), తాండూర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడి పనిచేస్తూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ జల్సాలకు చేయడంతో తనకు వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవ డంతో నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం నిందితుడు 2020 సంవత్సరంలో మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడటంతో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసిన జ్కెలుకు తరలించారు. జ్కెలు నుండి విడుదల్కెన నిందితుడు తమ కుటుంబంతో కల్సి గత మూడు సంవత్సరాలు కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ నివాసం వుంటున్నాడు. ఈ నెల 12వ తారీఖున నిందితుడు నివాసం వుంటున్న పరిసరాల్లో నివాసం వుంటున్న దంపతులు ఇంటికి తాళం వేసి సినిమాకి పోయినట్లుగా గుర్తించిన నిందితుడు. ఎవరికి అనుమానం రాకుండా నిందితుడు ఆ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని 40గ్రాముల బంగారు అభరణాలతో పాటు 40వేల రూపాయల నగదు, ఒక సెలఫోన్ చోరీ చేసి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయాడు. తమ ఇంటిలో దొంగలు పడినట్లుగా గుర్తించిన బాధితులు తమ ఫిర్యాదులు మాత్రం ఇంటిలో 250 గ్రాముల బంగారు అభరణాలు చోరీ జరిగినట్లుగా ఫిర్యాదు ఇవ్వడంతో వేగంగా పోలీసులు క్రైమ్స్ అదనపు డిసపి బాలస్వామి అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. ఈ రోజు ఉదయం కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలసి కెయూ జంక్షన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇదే ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా తాను చోరీ చేసిన బంగారు గాజులు గుర్తించిన పోలీసులు నిందితుడుని విచారించగా తాను చోరీ చేసిన ఇంటిలో కేవలం నాలుగు బంగారు గాజులు, 40 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ మాత్రమే చోరీ చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. దీనితో బాధితుల ఇంటిలో కేవలం 40 గ్రాముల బంగారు అభరణాలు మాత్రమే చోరీ జరిగినట్లు గుర్తించిన పోలీసులు బాధితుల ఇంటిలో మరో మారు తనిఖీ చేయగా చోరీ అయింది అనుకుంన్నా మిగితా బంగారు అభరణాలు బాధితుల ఇంటిలోనే లభ్యం కావడం జరిగింది.ఈ చోరీ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి మాట్లాడుతూ ఇకపై ఎవరైన బాధితులు ఎవరైన చోరీ గురైన సొమ్ము ఎక్కువ మొత్తంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని డిసిపి ప్రజలకు సూచించారు. నిందితుడుని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సిసిఎస్, కెయూసి ఇన్స్‌స్పెక్టర్లు రాఘువేందర్, రవికుమార్,ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్‌స్పెక్టర్ దేవేందర్, కెయూసి ఎస్.ఐ శ్రీకాంత్, కిరణ్, ఏఏఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, జంపయ్య, కానిస్టేబుళు ్ళ మధుకర్, చంద్రశేకర్,వంశీ,విశ్వేశ్వర్,ఐటీ కోర్ కానిస్టేబుళ్ళు నగేష్, ప్రవీణ్ లను సెంట్రల్ జోన్ డిసిపి అభినందనలు తెలియజేసారు.

# వరి గడ్డకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని దుండగులు

**కౌటాల డిసెంబర్ 19(జనం సాక్షి )**అన్నదాత 4నెలలు ఎండ వాన సైతం లెక్కచేయకుండా చెమచోర్చి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో భూమి పాలు కావడంతో కన్నింటి పర్యంతమయ్యారు. కొమరం భీం జిల్లా కౌటాల మండలంలో పార్డి గ్రామానికి చెందిన దుర్గం.పత్రు , జాడి మాణిక్ రావు అనే ఇద్దరు రైతులు 4ఎకరాల లలో వరి పంట వేశారు.ఇటీవల చేతికి వచ్చిన పంటను కూలీలతో కోసి గడ్డ పెట్టారు. మరో రెండు రోజుల్లో ఇంటికి ధాన్యం వచ్చే సమయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు వరి గడ్డకు నిప్పు పెట్టారు. ఉదయం వెళ్ళి చూసే సరికి కాలి బూడిద కావడంతో రైతులు కన్నీటి పర్వంతమయ్యారు.సుమారుగా రెండు లక్షలు నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కౌటాల ఎస్ఐ చంద్ర శేఖర్.

# బావిలో దూకి మహిళా ఆత్మహత్య



**సారంగాపూర్, డిసెంబర్ 19 (జనం సాక్షి)**సారంగాపూర్ మం డలం ఒక మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ధని గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధని గ్రామానికి చెందిన అడ్డిగ రాజమణి, (36)ఆమె అత్త గారి ఊరు నిర్మల్ మండలం చిట్యాల గ్రామం, కొన్ని సంవత్సరాల క్రితమే భర్త చనిపోగా కొడుకు రిషి కూడా సంవత్సరం క్రితం చనిపోయాడు. అప్పటి నుండి మానసికంగా కృంగిపోతు, గురువారం రాత్రి నుండి ఆమె ఇంట్లో కనిపించక పోవడంతో ఆమె కుటుంబ సభ్యులు గాలించగా గ్రామ శివారు బావిలో చనిపోయి కనిపించింది. ఆమె సోదరుడు బిక్కు పెద్ద రాజేశ్వర్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# జిల్లా ఉపాధ్యక్షుడిగా హింగే రవీందర్



**పరకాల, డిసెంబర్ 19 (జనం సాక్షి):**తెలంగాణ రె తు రక్షణ సమితి హను మకొండ జిల్లా ఉపాధ్య క్షుడిగా హింగే రవీందర్ ను నియమిస్తున్నట్లు ఉమ్మ డి వరంగల్ జిల్లా అధ్య క్షుడు వరికెల కిషన్ రావు తెలిపారు. ఈ సంద ర్భంగా కిషన్ రావు రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున రవీందర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ బాబు రావు పాల్గొన్నారు.

# మల్లారం ప్రజలకు రుణపడి ఉంటాను

## సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్



**మల్హార్,డిసెంబర్ 19 (జనం సాక్షి)** మల్లారం గ్రామపం చాయతీ నూతన సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఎల్లవేళల రుణపడి ఉంటామని నూతనంగా ఎన్నికైన మల్లారం గ్రామపం చాయతీ సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్ అన్నారు. ఈ నెల 17 న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 234 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఆయన శు క్రవారం మాట్లారు. మల్లారం గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు తమను ఆదరించి ఆశీర్వదించారని మొదటిసారి సర్ప ంచ్ గా ఎన్నికైనందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రజలు తమపై ఉం చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామ న్నారు. తమ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు శ్రేయోభిలాషులు స్నేహితులకు, అన్ని వర్గా ల ప్రజలకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా మేకల రాజయ్య యాదవ్ అన్నారు.

## బిఆర్ఎస్ కెఎస్‌టౌన్ అధ్యక్షులుగా కొల్లురిరవి



**బచ్చన్నపేట డిసెంబర్ 19 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులుగా కొల్లూరి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షుల ఇరుగు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల నరేష్, సహాయ కార్యదర్శిగా అల్వాల్ రాజు, కోశాధికారిగా కుకుడాల పాండురంగం, ఆర్గనైజర్ గుడ్ల మనోహర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కొల్లూరి రవి మాట్లాడుతూ నాకు ఇచ్చినటువంటి ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల అభివృద్ధి కోసం పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, కెశయ్య, గంధ మల్ల కిష్టయ్య ,రాగిరి మురళి, సత్తయ్య, కర్రె రవికుమార్, అల్వాల నాగరాజ్, ఎద్దు వెంకటేశం, భావండ్లపల్లి బాలరాజ్, టేకులపల్లి సంపత్, గంధం వల్ల జంపయ్య, జంధ్యాల ఉపేందర్, దేవరకొండ వెంకటయ్య, రాగిచెటి కిషన్, కుక్కుడాల పుల్లయ్య, జనగాం జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**నల్లబెల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి):**నల్లబెల్లి మండల గ్రామ పాలన అధికారుల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సోనబోయిన సదానందం, గౌరవ అధ్యక్షుడిగా రాగం సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కార్యదర్శులుగా క్రాంతి, ఐలేష్, ఉపాధ్యక్షుడిగా దాసరి సారంగం, కోశాధికారిగా రవికుమార్, కార్యవర్గ సభ్యులుగా గోవర్ధన్, రాకేష్, సందీప్, రాజేష్, శ్యామ్, ఆరోగ్యం, ఉపేందర్, చిరంజీవి, ఫైజ్‌అయ్యా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి తహసిల్దార్ ముప్పు కృష్ణ? శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంపత్, ఏఆర్ఐ చామంతి, సీనియర్ సహాయకులు సలీం పాషా పాల్గొన్నారు.

## ప్రజా సేవతో, ప్రజల మనసుల్లో



**బెల్లంపల్లి, డిసెంబర్ 19, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన గురునాదం సుమలత ప్రేమ్ సాగర్ గౌడ్ దంపతులు ప్రజా సేవలో ముందుండి ప్రజల మనసుల్లో నిలిచారు. పేదరిక కుటుంబమే అయినా డబ్బులపై ఆశపడకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడంతో ప్రజలే ఆకుటుంబాన్ని అక్కున చేర్చుకున్నారు. ప్రజా సేవలో సైతం అందరికంటే భిన్నంగా ఆలోచించే నైజం ఆదంపతులది. ఎవరైనా పనిపడి వస్తే వారివద్ద ఎలాంటి రూపాయి తీసుకోకుండా, వారి కోసం తమ స్వంత డబ్బులను ఖర్చు చేసే నైజమే ఈరోజు ప్రత్యర్థి పోటీగా లక్షల రూపాయలు గుమ్మరించినా విజయం మాత్రం ఈదంపతులనే వరించింది. ఇలా పోటీ చేసిన ప్రతిసారి విజయాన్ని అందుకొని వాహ్ గౌడ్ సాబ్ అని అందరి చేత అనిపించుకుంటున్నారు. 2006లో గురునాదం ప్రేమ్ సాగర్ గౌడ్ వార్డు సభ్యునిగా మొదటిసారి గెలుపొంది అదే సంవత్సరం ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యాడు. ప్రజలకు మరింత దగ్గరై 2013లో ప్రేమ్ సాగర్ గౌడ్ సతీమణి సుమలత సర్పంచ్ గా ఎన్నికయ్యారు. అనంతరం 2019 సంవత్సరంలో గురునాదం సుమలత ఎంపీటీసీగా విజయం సాధించి వైస్ ఎంపీపీగా ప్రజలకు సేవలందించారు. తాజాగా ఈనెల 14న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై సంచలన విజయం సాధించి ఎన్నికల్లో డబ్బులు ముఖ్యం కాదు, ప్రజా సేవ చేస్తేనే ప్రజలు ఆదరిస్తారని మరోసారి నిరూపించుకున్నారీ గురునాదం సుమలత ప్రేమ్ సాగర్ గౌడ్ దంపతులు.

## 21న జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ ఎంపికలు



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 19 ( జనం సాక్షి ) :**ఈనెల 21న ఆదివారం ఉదయం 10 గంటలకు స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని శ్రీవాణి గురుకులంలో సీనియ ర్ స్త్రీ,పురుషుల షూటింగ్ బాల్ సెలెక్షన్స్ ఉంటాయని షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల యుగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, పిడి సంబన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ సెలక్షన్ ఐన క్రీడాకారులు ఈ నెల 24,25, 26 వరంగల్ జిల్లా అన్నారం లో జరిగే 44 వ సీనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వివరాల కోసం ఫోన్ నెంబర్స్ 8328211430,9010255898 నెంబర్ లను సంప్రదిం చాలని కోరారు.

# నిర్మల్‌లో బీజేపీ విజయోత్సవ సంబరాలు

- కొండాపూర్ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీ - సర్పంచ్‌లకు ఘన సన్మానం.
- జరుగబోయే స్థానిక ఎన్నికల్లో విజయమనదే..బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావ్



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్19, (జనంసాక్షి)**నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ముందుగా రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావ్ నిర్మల్ చేరుకోగానే బీజేపీ నేతలు,నాయకులు బిజెఎల్పీ నేత మహేశ్వర్రెడ్డి ఘన స్వాగతం పలికారు, పూలమాలలు ,శాలువా తో సత్కరించారు, కొండాపూర్ చౌరస్తా నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకోగా, ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు ఆత్మీయ సన్మాన సభలో శాలువా, మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు మాట్లాడుతూ, నిర్మల్ జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పు బీజేపీ అభివృద్ధి పాలనకు ఇచ్చిన నమ్మకమని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ఈ విజయానికి మూలమని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి పార్టీ మరింత బలోపేతం అవుతోందని, రాబోయే ప్రతి ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ముందుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికిలక్ష కోట్ల రూ,, నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు..బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్‌పై ప్రజల అసంతృప్తి స్పష్టమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి వర్క్ షాప్‌లో రక్షణ పక్షోత్సవాలు




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా ఏరియాలోని సింగరేణి వర్క్ షాప్ లో రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ఏరియా జిఎం శ్రీనివాస్,వార్షిక రక్షణ పక్షోత్సవాల ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్,కార్పొరేట్ జిఎం సెంట్రల్ వర్క్ షాప్స్ దామోదర్ రావు,బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్ రక్షణ జెండాను ఎగురవేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాకు ఏరియా వర్క్ షాప్ గుండెకాయ వంటిదని, ఏరియాలోని వివిధ గనులకు అవసరమైన యంత్రాల మరమ్మత్తులు నిష?తులైన ఉద్యోగుల చేత జరుగుతున్నా యని,పవర్ యంత్రాలు ,ఎస్డీఎల్, హాలర్లు,బం కర్లు,మోటారు పంపులు తదితర యంత్రాలను సకాలంలో మరమ్మత్తు చేసి అందించడం ద్వారా రక్షణతో కూడిన ఉత్పాదకత సాధించడంలో వర్క్ షాప్ కీలక పాత్ర పోషిస్తున్నదని,వర్క్ షాప్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ విధులు నిర్వహించే సమయంలో వ్యక్తిగత రక్షణ పరికరాలను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. సేఫ్ శ్రీరాంపూర్ ఏరియా, సేఫ్ సింగరేణిగా రూపుదిద్దుకోవడంలో ప్రతి ఉద్యోగి,అధికారి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కమ్యూనికేషన్స్ సెల్ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా,ఏరియా ఇంజనీర్ టి.రమణ రావు,ఏరియా వర్క్ షాప్ డిజిఎం రవీందర్,ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్,ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు కె వేల్రద్రి,జి దామోదర్, అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం


హనుమాన్ దేవాలయంలో కన్నె స్వామి పూజ,అత్యంత వైభావంగా శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు.

**గూడూరు,డిసెంబర్20(జనంసాక్షి):**గూడూరు మండలంలోనిబ్రాహ్మణపల్లి గ్రామం ప్రసిద్ధ హనుమాన్ దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంతో పాటు,కన్నె స్వామి పూజ,అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీ విష? నారాయణ పొట్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో సాగింది. దేవాలయం ప్రాంగణం అంతా శబ్దమంత్రోచ్చారణలు,భజనలు,అయ్యప్ప నామస్మరణలతో మార్మోగింది.ఇరుముడి కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాముల దీక్షలు తీసుకున్న భక్తులు సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు.కన్నె స్వామి పూజను శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ,స్వాములంతా శుద్ధత,నియమ నిష్ఠలతో పాల్గొని,ఆలయాన్ని పుష్పాలతో, దీపాలతో సుందరంగా అలంకరించారు.పూజా కార్యక్రమాలు వేద మంత్రాల మధ్య ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి.ఈ కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించడంలో కందికొండ శీను స్వామి ముఖ్యపాత్ర పోషించారు. ఆయన ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కగా జరిగాయి. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసి, ప్రసాద పంపిణీని కూడా సక్రమంగా నిర్వహించారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం స్వాములంతా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,శనివారం బ్రాహ్మణపల్లి నుండి శబరిమల అయ్యప్ప దర్శనార్థం స్వాములంతా బయలుదేరనున్నట్లు తెలిపారు.దీక్ష తీసుకున్న భక్తులు శాంతియుతంగా, క్రమశిక్షణతో యాత్రను పూర్తి చేయాలని ఆకాంక్షించారు.హనుమాన్ టెంపుల్‌లో నిర్వహించిన ఈ అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ,భక్తుల మనసులను అలరించింది.

# అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



## సమస్యల సాధనకై చలో నల్గొండ విజయవంతం చేయాలి

**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 19 ( జనం సాక్షి ) :** రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అర్చక ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు గంగు ఉపేందర్ శర్మ, తనుగుల రత్నాకర్ శర్మ, డివిఆర్ శర్మ, బ్రాహ్మణ పెల్లి రవీందర్ శర్మ, సముద్రాల క ృష?మాచారి, కొత్తపల్లి నిఖిలేష్, సౌమితి రంగాచార్యులు కోరారు. చిల్పూర్ మండల కేంద్రంలో ని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవ స్థానంఆవరణలో అర్చక జేఏసీ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్చక ఉద్యోగు లకు 25 శాతం న్యాయం జరగగా, ఇంకా 75 శాతం అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, దేవాదాయ శాఖ మంత్రి సురేఖను విన్నవించుకుంటున్నామన్నారు. సమస్యల సాధనకై ఈనెల 24న నల్గొండ టౌన్ లో అర్చక ఉద్యోగ జేఏసీ సమావేశం నిర్వహించడం జరు గుతుందని అన్నారు.ఉద్యోగుల పదోన్నతి విషయంలో కొంత కాలాతీతం అవుతుందని, 6 వేల దేవాలయాల లో ఖాళీగా ఉన్నటువంటి అర్చక ఉద్యోగ, పరిచారక, పాచక పోస్టులను వెంటనే భర్తీచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్చక వెలేఫేర్ ఫండ్ లో నుండి సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మంత్రి కొండ సురేఖ చొరవతో కొంత అర్చకులకు న్యాయం జరిగిందని, రిటైర్మెంట్ అయిన అర్చకులకు గ్రాడ్యుటి 8 లక్షల రూపాయలు అందిస్తు న్నారని గ ృహ నిర్మాణాలకు, అర్చకుల పిల్లల వివాహ ములకు, హెల్త్ కార్డులకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుం దని అన్నారు దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులు, ఉద్యోగులకు రిటైర్మెంట్ అయితే పెన్షన్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖ అధికారులు 341 పోస్టుల ప్రకారం గా వివిధ దేవాలయాల్లో భర్తీ చేయాలని నిర? యించడం సంతోషకరమన్నారు. పోస్టులు నిర?యించ డానికి వేద పండితులను ఏర్పాటు చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ధూప దీప నైవేద్య అర్చకుల మూడునెలల పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 99 పి ఆర్ సి ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని నిర?యించడం జరిగిందన్నా రు. సమస్యల సాధనకై ఈనెల 24న చలో నల్గొండ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, వీరన్న, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో సాధికారతను పెంపొందించుకోవాలి

## అనుముల శ్రీనివాస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

**పర్వతగిరీ డిసెంబర్19 ( జనం సాక్షి)**మహిళలు సాధికారిత ను పెంపొందించుకొని జీవనోపాదులను మెరుగుపరచడం కొరకై ప్రోత్సాహకరమైనటువంటి రంగాలలో భాగస్వామిలై ఆర్థిక అభివ ృద్ధిని సాధించుకోవాలని బీ.సీ.ఐ ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు,పర్వతగిరి మండల కేంద్రంలోని మారి స్వఛ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పి.యు మేనేజర్ హిమా వర్షిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మహిళ సాధికారిత అంశంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అనుముల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... మహిళలు కుటుంబ వ్యవహారంలో, వ్యవసాయ రంగంలో ప్రాతినిత్యం వహిస్తూ అదనపు ఆదాయం సమకూర్చేవడం కొరకై బయో ఇన్పుట్ సెంటర్లో సేంద్రియ ఉత్పత్తులను తయారు చేసుకొని రసాయనిక ఎరువుల, పురుగు మందులను తగ్గించే దిశగా ప్రయత్నం కొనసాగించే విధంగా తన క్షేత్రాలలో సేంద్రియ ఎరువులను వాడి బిసిఐ రైతులకు ఎరువులు వినియోగతను చాటి చెప్పాలని అన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ.. అనునిత్యం వ్యవసాయ రంగంలో వ్యవసాయ రంగంలో అనునిత్యం వ్యవహరించేది కేవలం మహిళ పాత్ర గననీయమైనదని కావున వ్యవసాయ సాగులో



వాడుతున్నటువంటి రసాయన ఎరువుల పురుగు మందుల వాడడం వల్ల భూమిలో ఉన్నటువంటి సారం పూర్తిస్థాయిగా నిస్సాహిత స్థితిలో మారి సరైనటువంటి దిగుబడు ను రాక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంగా ప్రజ్వల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఈ బయో ఇన్పుట్ సెంటర్లను ద్వారా తయారు చేసినటువంటి ఎరువులను వినియోగించుకొని వ్యవసాయ నూతన విధానాలను అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం.ఐ.ఎస్.ఆఫీసర్ అక్కల రమేష్ క్షేత్ర సిబ్బంది సుజాత, మౌనిక ,స్కైలాబ్,వెంకన్న మరియు వివిధ గ్రామాల బయో ఇన్పుట్ సెంటర్ నిర్వాహకులు 60 మంది పాల్గొన్నారు.

# ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం



**పర్వతగిరి,డిసెంబర్ 19,(జనం సాక్షి)**ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ శుక్రవారం రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ22-12-2025 (సోమవారం) రోజున ఎన్నికైన నూతన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. అలాగేగ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయానికి సంబంధించిన పూర్తి లెక్కలను తప్పనిసరిగా 24-01-2026 లోగా సంబంధిత అధికారులకు సమర్పించాల్సిందిగా తెలియజేశారు. గడువు లోపు లెక్కలు సమర్పించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి నర్సరీ లో ఫ్రెష్ రైజింగ్ లో 3000 మొక్కలు పెంచాలని ఆదేశించారు.ఎంపీవో శేషు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో 100 శాతం పన్ను వసూలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్, ఎంపీవో శేషు,ఏ పి ఓ సుశీల్ కుమార్, హౌసింగ్ ఏ ఈ ఉదయశ్రీ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు క ృషి చేయాలని మహిళ సాధికారత జెండర్ స్పెషలిస్ట్ అనూష కోరారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి ఆదేశాల మేరకు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మైలారం ప్రభుత్వ పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజ అభివ ృద్ధికి అవరోధం అని తెలిపారు. జిల్లా మహిళ సాధికారత ఇంచార్జి కోఆర్డినేటర్ క్రిష? మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత, మహిళా సాధికారత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మమత, పాఠశాల అధ్యాపక బ ృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెక్కొండలో పురుషులకు కుటుంబ నియంత్రణ విజయవంతం



**నెక్కొండ, డిసెంబర్ 19 (జనం సాక్షి ):** నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ ఆదేశాలతో శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెక్కొండ లో కుటుంబ నియంత్రణ పురుషులకు క్యాంపు నిర్వహించడం జరిగినది. పురుషులకు చేసే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు 11 మంది పేరు నమోదు చేసుకొని డాక్టర్ కృషా?రావు ఆధ్వర్యంలో విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ ఆదేశాల అనుసార ప్రకారము ఎన్ ఎస్ వి క్యాంపు నిర్వహించడం జరిగినది.ఇందులో పురుషులకు చేసే వేసెక్టమీ ఆపరేషన్ సాధారణమైనది. ఎలాంటి కోత కుట్లు లేని రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్. ఇది చేసుకోవడం వలన పురుషులలో ఎలాంటి వైకల్యము రాదని వాళ్లు సాధారణమైన జీవితము గడపవచ్చు అని పురుషునిగా కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని తెలిపినారు. గతంలో ప్రజలు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపుతున్నారని, ఎలాంటి సమస్యలు రాలేదని తెలిపినారు.పురుషులు ముందుకు వచ్చి వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, మాత శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ రహేలా తస్వీర్, డాక్టర్ సుమన్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత, పీహెచ్ఎన్ వరమ్మ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఓడిపోయిన ప్రజల కోసం పోరాటం

## ప్రజలకు బోరు ఫిట్టింగ్ చేయించిన వార్డు మెంబర్లు

**ములుగు/వెంకటాపూర్,డిసెంబర్19(జనం సాక్షి):**వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో మొదటి వార్డు మరియు రెండో వార్డు లో ఓడిపోయిన ప్రజలకు నీటి సౌకర్యం కోసం మోటార్లను బిగించడం జరిగింది. మంత్రి సీతక్క చొరవ తో మోటార్ల ను ఏర్పాటు చేయడం జరిగింది.మొదటి వార్డు లో ఓడిపోయిన జవ్వాజి రాజమ్మ తన ఒకటో వార్డులో ప్రజలకు నీటి సౌకర్యం కోసం మోటార్లను బిగించడం జరిగింది.అలాగే రెండో వార్డ్ లో ఓడిపోయినా సాదా రమేష్ రెండో వార్డు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మోటర్ పంపును బిగించడం జరిగింది. ప్రజలు తమ అవసరాల నిమిత్తం వినియోగించుకోవాలని ఎవరికి కూడా నీటి కొరత ఉండదని జరిగింది. ఈకార్యక్రమంలో లోప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి రూ.5వేల విరాళం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మంజూరునగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్, సునీత దంపతులు శుక్రవారం రూ. 5వేల విరాళం అందించారు. బుర్ర రమేష్, సునిత దంపతుల కుమార్తె బుర్ర లాస్య గౌడ్ అమెరికాలో జరిగిన మారథాన్ రన్ లో పాల్గొన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని మెడల్ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములోని కలియుగ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలో జరగనున్న వైకుంఠ ఏకాదశి కార్యక్రమ నిర్వహణ కొరకు విరాళం అందించారు. ఆలయ ధర్మకర్త గంద్ర జ్యోతికి ఈ విరాళం అందజేశారు.

## హరిచంద్ర తండా కాంగ్రెస్ పార్టీ వార్డ్ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరిక



**గూడూరు, డిసెంబర్20 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం హరిచంద్ర తండాకు చెందిన కొర్ర దంజ్య ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి 4వ,వార్డు సభ్యునిగా గెలుపొందారు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం శంకర్ నాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## చించోలి యం సర్పంచ్‌కు సన్మానం



**సారంగాపూర్, డిసెంబర్ 19(జనం సాక్షి) :** రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన దాసరి లక్ష్మణ్‌ను కౌట్ల బి గ్రామస్తులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగ రాజారెడ్డి, ఉట్నూరు భూమన్న, చవాన్ ప్రకాష్, కండెల అంజు, పెంట రమణ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**కాసిపేట డిసెంబర్ 19 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.. కాసిపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. క్యాతనపల్లి కి చెందిన ప్రసాద్ (31) దేవాపూర్ నుంచి మందమర్రి వైపు వెళ్తుండగా కోమటిచేను శివారులో మందమర్రి కి చెందిన రమేష్ కాసిపేట నుంచి కోమటిచేను వైపు వెళ్తుండగా ఎదురుదురుగా రెండు బైక్ లు ఢీ కొట్టుకున్నాయి. ఈ ఘటనలో ప్రసాద్ కు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. రమేష్ కు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రమేష్ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కాసిపేట పోలీసులు పేర్కొన్నారు.

## తాటి చెట్టు పై నుండి కింద పడిన కక్కెర్ల మహేష్ గౌడ్‌కు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవిగౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 19(జనంసాక్షి) :** గోవిందరావుపేట మండలం లోని పస్రా గ్రామానికి చెందిన కక్కెర్ల మహేష్ గౌడ్ తన విధి నిర్వాహనలో భాగంగా శుక్రవారం వారం రోజున ఉదయం 8 గంటలకు తాటి చెట్టు ఎక్కుచుండగా ప్రమాదవాషత్తు కాలు జారీ కిందపడటం జరిగింది. మహేష్ గౌడ్ ను సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ మరియు తోటిగీత కార్మికులు కుటుంబ సభ్యులు 108 వాహనం లో ములుగు ఏరియా హాస్పిటల్ తీసుకొనిరాగ మెరుగైన చికిత్స కోసం ఎంజిఎం పోవడం జరిగిందని అన్నారు. మహేష్ గౌడ్ కు చెయ్యివిరి గీ బొక్క బయటకు రావడం కాళ్లకు చాతికి నడుము కు బలమైన దెబ్బలు తగిలినాయి. కావున ప్రభుత్వం తక్షణమే ఎక్స్ గ్రేషియామరియు తాడి కార్పొరేషన్ ద్వారా సహాయం అందించిఆదుకోవాలని సోసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ గుండెబోయిన రవిగౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు..

## ట్రాన్స్ జెండర్ ఉపాధి, పునరావాస పథకం

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 19(జనంసాక్షి) :** జిల్లాలోని (ట్రాన్స్ జెండర్/ ట్రాన్స్ జెండర్ ఉమెన్) ఉన్నవారు నేషనల్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోని మరియు ట్రాన్స్ జెండర్ ఐడి కార్డులు మరియు సర్టిఫికెట్లు పొందిన ట్రాన్స్ జెండర్/ ట్రాన్స్ జెండర్ ఉమెన్ లకు ట్రాన్స్ జెండర్ల యొక్క సంక్షేమము కొరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు పునరావాస పథకం ప్రవేశ పెట్టబడింది. కావున ములుగు జిల్లాలోని (ట్రాన్స్ జెండర్/ ట్రాన్స్ జెండర్ ఉమెన్ ) ఉన్నవారు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవలసినధిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి టి రవి ఒక ప్రకటనలో తెలియచేశారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప పడిపూజ

**మహా అన్న ప్రసాద వితరణ**



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** స్వామి శరణం.. అయ్యప్ప శరణం... స్వామియే అయ్యప్ప శరణం... అంటూ అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో రంగశాయిపేటలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం మారు మోగింది. నగరంలోని రంగశాయిపేట వడ్లవాడలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ముత్తినేని రామ్మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కనుల పండుగగా జరిగింది. అయ్యప్ప మాలధారులు భారీగా హాజరై అయ్యప్ప భజనలు, కీర్తనలు ఆలపించారు. వేద బ్రాహ్మణోత్తములైన బ్రహ్మశ్రీ వెలిదే ప్రదీప్ శాస్త్రి మంత్రోచ్ఛారణలతో నిర్వహించిన పడిపూజలో వందలాదిమంది మాలధారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప అభిషేకాన్ని కనులారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులైనారు. ఈ పడి పూజలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ దంపతులు పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ పడిపూజలో గురుస్వామి కత్తి ఎల్లా గౌడ్, బజ్జూరి వీరేశం, దామెరకొండ కర్ణాకర్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, పాల రంజిత్, మిరియాల శ్రీనివాస్, మిట్టపల్లి కపిల్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచికి ఘనసన్మానం

**కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు**



**మహదేవపూర్ డిసెంబర్ 19 (జనంసాక్షి) :** మూడవ విడత 17 న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి .కుదురుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా చల్ల సమ్మిరెడ్డి విజయం సాధించారు. మహదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తడుకల జగదీష్. చక్రధర్ దాగంసంతోష్. రాఘవేంద్ర కడర్ల నాగరాజు కళాధర్ గడ్డం స్వామి. గడ్డంశ్రీనివాస్ పూర్ణచందర్ సోయల్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గన్ను నరసింహులు



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ కాలనీ లో జీడి యాదమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎంపీ టీసీ గన్ను నరసింహులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, దశదిన కార్యక్రమానికి శుక్రవారం గన్ను నరసింహులు తన వంతు సహాయంగా కిరాణా సామా ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తపాల శాఖ స్కీములను వినియోగించుకోండి

● **బ్రాంచ్ తపాల శాఖ ఉద్యోగి మహమ్మద్ జానీ**



**కాటారం డిసెంబర్ 19 (జనం సాక్షి) :** కాటారం మండల పరిధిలోని జాదురాపేట గ్రామపంచాయతీలో ఆ బ్రాంచ్ కార్యాలయంలో డీసీడీపీ ప్రోగ్రాం తపాల శాఖ వారు నిర్వహించారు. ఆ శాఖ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మహమ్మద్ జానీ మాట్లాడుతూ తపాల శాఖ ఎందుకు ఉన్న స్కీములను వినియోగించుకోవాలని తెలిపారు. పది సంవత్సరాలు లోపు ఉన్న ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం చాలా మంచిదని దాని యొక్క వడ్డీ రేటు 8.1 అధికంగా ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం 50 సంవత్సరాలకు ఉన్నవారు 436 రూపాయలు కట్టిన యెడల ఒకవేళ అనారోగ్యంతో మరణించిన యాక్సిడెంట్ అయిన 2 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. గ్రామంలో పేదలు వ్యవసాయ కూలీలు నెలసరి డబ్బులు జమ చేసుకునేందుకు ఆర్ డి, రిక్వయిరీ డిపాజిట్ అనే పతకము అందుబాటులో ఉందని తెలిపారు.

## బొమ్మపూర్ సర్పంచ్‌గా గెలుపొందిన చంద్రశేఖర్ రెడ్డి



**మహదేవపూర్ డిసెంబర్ 19 (జనంసాక్షి) :** రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చీర్ల చంద్రశేఖర్ రెడ్డి తన ప్రత్యర్థి పై 38 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తను గతంలో బొమ్మపూర్ ఎంపీటీసీగా మరొకసారి సర్పంచ్ గా పోటీ చేయగా ఓటమిపాలైనారు. ఈ నెల 17న గ్రామపంచాయతీ రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో చీర్లచంద్రశేఖర్ రెడ్డిని సర్పంచ్ గా ప్రజలు గెలిపించాలని పట్టుదలతో ఒక ఏకదటిపై వచ్చి తనను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మూడవసారి పోటీ బరిలో ఉంచి 38 ఓట్ల మెజార్టీతో గెలిపించారు. చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ గా విజయం సాధించినందున పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు ఉత్సాహంగా ఉన్నారు.

## ఇక యూరియా కష్టాలకు చెక్

**ఇక ఇంటి నుంచి బుకింగ్ చేసుకోవచ్చు : ఏవో**



**గంగారం డిసెంబర్ 19 (జనం సాక్షి) :** తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా కష్టాలను చూసి గుడ్ న్యూస్ చెప్పిందని గంగారం ఏవో వేణు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం గంటల తరబడి లైన్‌లలో నిల్చునే అవసరం లేకుండా, ఇంటి నుంచే బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తుంది. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రాష్ట్రంలో ఈ రబీ సీజన్ నుంచి యూరియా పంపిణీన/ అమ్మకాలను సులభతరం చేసేందుకు రైతుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టుయూరియా పంపిణీని సులభతరం చేసేందుకు రైతుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఈ యాప్ ద్వారా... రైతులు యూరియా బస్తాల కోసం క్యూ లైన్‌లలో గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, తమకు నచ్చిన డీలర్ నుండి ఇంటి నుండే యూరియాను బుక్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో యూరియా కోసం ఏర్పడిన గందరగోళ పరిస్థితులను నివారించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని ఎవరికైనా ఇబ్బందిగా ఉంటే సంబంధిత ఏఈఓ ల దగ్గరికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోవాల్సిందిగా తెలిపారు.